గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 24-09-2021**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2021-09-24 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2021-09-25 | 2021-09-26 | 2021-09-27 | 2021-09-28 | 2021-09-29 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 38.0 | 61.0 | 4.0 | 8.0 | 7.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 34.6 | 34.5 | 34.5 | 34.5 | 35.6 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 19.3 | 19.3 | 19.0 | 18.2 | 18.4 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 84 | 79 | 78 | 77 | 73 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 52 | 51 | 52 | 46 | 44 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 9.1 | 12.9 | 13.6 | 13.2 | 16.3 |
| గాలి దిశ (డిగ్రీ) | 225 | 283 | 283 | 283 | 287 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 6 | 8 | 8 | 8 | 8 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి అక్కడక్కడ ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉన్నది. గరిష్ఠ ఉష్ణోగ్రత 34-35 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 18-19 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

వేరుశనగలో కాండం కుళ్ళు ఆశించవచ్చు. నివారణగా కార్బండిజెం 1 గ్రా. (లేక) హెక్సాకొనజోల్ 2 మి.లీ. / లీ. నీటికి. చొ.న కలిపి కాండం తడిచేల పిచికారి చేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

వర్ష సూచన ఉన్నందున వరి కోతలు చేపట్టే రైతులు కళ్లాలపై వున్న ధాన్యాన్ని తడవకుండా ప్లాస్టిక్ షీట్లతో కప్పి భద్రపరచుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుత వాతావరణం వరిలో కాండం తొలుచు పురుగు మరియు ఆకుముడత పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. (లేక) కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. • ప్రస్తుత వాతావరణం వరిలో పాముపొడ తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా ప్రోపికోనజోల్ 1 మి.లీ. (లేక) హెక్సాకోనజోల్ 2 మి.లీ. (లేక) నేటివో 2 గ్రా. / లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుతం వేరుశనగ కోతలు చేపట్టే రైతులు పంట పక్వ దశ గమనించి 70-80 శాతం మొక్కల ఆకులు, కొమ్మలు పసుపు వర్ణంగా మారి కాయ డొల్ల లోపలి బాగం నలుపుగా మారినపుడు కోయాలి. • విత్తనం కొరకు వాడు కాయలను మధ్యాహ్నం వరకు నీడలో ఆరబెట్టి కాయలో తేమ శాతం 9% వరకు ఉండేలా చూడాలి. కాయలను నిల్వ చేసేందుకు గాను మలాథయాన్ 5-10 మి.లీ./లీ. నీటికి చొ.న. కలిపిన ద్రావణంలో గోనె సంచులను అరగంట ముంచి భాగుగా ఎండబెట్టి ఆ తరువాత ఈ గోనె సంచులలో నిల్వ చేసుకోవలెను. • ప్రస్తుత వాతావరణం వేరుశనగలో ఆకుమచ్చ ఆశించడానికి అనుకూలం. నివారణగా ప్రోపికోనజోల్ 10 మి.లీ./10 లీ. నీటికి చొ.న. పిచికారి చెయ్యాలి. |
| మైజ్ | ప్రస్తుతం మొక్కజొన్న మరియు ఇతర గడ్డి జొన్న వంటి పంటలలో కత్తెర పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం ఉన్నది. నివారణగా లార్విన్ 1 గ్రా./లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |
| చెరుకుగడ | ప్రస్తుత వాతావరణం చెరకులో పిండినల్లి ఆశించడానికి అనుకూలం. నివారణగా ఎండిన మరియు ముదిరిన ఆకులను తొలగించి ఇమిడాక్లోప్రిడ్ 0.6 మి.లీ./లీ. నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలి. |
| ఫింగర్ మిల్లెట్ | ప్రస్తుతం రాగి పంటలో కాండం తొలుచు పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం ఉన్నది. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ./లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మావిడి | • మామిడిలో ఆంథ్రాక్నోస్ ఆకు మచ్చ తెగులు, బ్లాక్ బ్యాండ్ తెగులు మరియు బంక తెగులు అధికంగా ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా కొమ్మ కత్తిరింపులు చేపట్టి ఏదేని కాపర్ శిలీంధ్ర నాశిని మందును 1% బోర్డో మిశ్రమంతో కలిపి వేసుకోవాలి. |
| టమోటా | • ప్రస్తుత వాతావరణం టమోటలో సూది పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా స్పైనోసాడ్ 0.3 మీ. లి.(లేక) లార్విన్ 1 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |
| వంకాయలు | • ప్రస్తుతం కూరగాయ పంటలలో ఆకు తినే పురుగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా క్వినాల్ఫాస్ 2 మి.లీ. (లేక) క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ./లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |